విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 20 జూన్ 2025 పేజీలు : 8 వెల : 2.00


## రెండు దేశాల యుద్ధంలో బిగ్ ట్విస్ట్...




ఇరాన్పై ఇజ్రాయెల్ భీకరంగా క్షిపణులను ప్రయోగిస్తోంది. ఇరాన్లో 1100 టార్గెట్లను ధ్వంసం చేసింది. ఈ రెండు దేశాల యుద్ధంలో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. దీంతో ఇరాన్కు అండగా 21 ఇస్లామిక్ దేశాలు ఏకమైయ్యాయి. ఇరాన్పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ కూటమిలో పశ్చిమాసియా, ఆఫ్రికన్ ఇస్లామిక్ దేశాలు ముందుకు వచ్చాయి. ఇందులో ఈజిప్ట్, పాకిస్తాన్, సౌదీ, కువైట్, యూఏఈ సహా పలు దేశాలు ఉన్నాయి. తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని డిమాండ్ ఆయా దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. మిడిల్ ఈస్ట్ను అణ్వాయుధ రహిత ప్రాంతంగా మారాలని కోరారు. న్యూక్లియర్ ఆయుధాలపై స్పష్టత ఇవ్వాలని, ఒప్పందంలో చేరాలని ఇజ్రాయెల్కు ఇస్లామిక్ దేశాలు పిలుపునిచ్చాయి. శాంతి పరిరక్షణే ప్రధాన లక్ష్యమని 21 దేశాది నేతలు కదిలారు. ఇజ్రాయిల్ దాడిలో 600 మంది ఇరానియన్స్ మృతి.. టెహ్రాన్ సహా పలు ప్రాంతాలను తమ మిసైల్స్ ధ్వంసం చేశాయని బుధవారం ఇజ్రాయిల్ ప్రకటించింది. బాలిస్టిక్ క్షిపణులు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు నాశనం చేశామని తెలిపింది. పశ్చిమ ఇరాన్, టెహ్రాన్ గగనతలంపై పూర్తిగా పట్టు సాధించామని, 70 ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీలు ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ ఆర్మీ తెలిపింది. ఇజ్రాయెల్ దాడిలో దాదాపు 600 మంది ఇరానీలు మృతి చెందారు. వందల సంఖ్యలో భవనాలు కూలిపోయాయి. వాహనాలు ధ్వంసమైయ్యాయి.

## డెలిమినేషన్ ముసాయిదాకు కలెక్టర్ ఆమోదం




కరీంనగర్ కార్పొరేషన్‌ను 66 డివిజన్లతో పునర్విభజన ముసాయిదాను ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా డివిజన్లపై అభ్యంతరాలను ఈనెల 5 నుంచి 11 వరకు 242 అభ్యంతరాలను స్వీకరించిన అధికారులు, క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆమోదం కోసం కలెక్టర్ పమేలాసత్పతికి పంపించారు. బుధవారం కలెక్టర్ ముసాయిదాను ఆమోదించగా.. గురువారం ఉదయం ప్రభుత్వానికి పంపించనున్నట్లు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన సీడీఎంఏ ప్రత్యేక మీటింగ్‌లో సైతం కమిషనర్ ముసాయిదాను ఉన్నతాధికారులకు అందజేశారు. ఫైనల్ లిస్టు 21న వెల్లడించనున్నారు. ఈ నేపథ్యంలో డివిజన్లలో ఎలాంటి మార్పులుంటాయోనని ఆశావహుల్లో ఆందోళన నెలకొంది. తాజా, మాజీ కార్పొరేటర్లకు కొంత అనుకూలం, మరికొంత ప్రతికూలంగా డివిజన్లు మారనున్నట్లు తెలిసింది. ఏదేమైనా డివిజన్ల పునర్విజన ముసాయిదా మిశ్రమంగా తయారైంది. గతంలో సాలిడ్ గా ఉన్న ఓట్లల్లో కొంతమేర తగ్గే అవకాశాలు ఉన్నాయి. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నారా, లేదా ముసాయిదా ప్రకారమే డివిజన్లు ఉంటాయా అనేది తేలాల్సి ఉంది. గ్రామాలు విలీనమవడంతో రిజర్వేషన్ కూడా మారితే, పరిస్థితి ఏంటని తాజా మాజీలు మల్లగుల్లాలు పడుతున్నారు. ఏదేమైనా 21 వరకు డీలిమిటేషన్ ఎలా జరిగిందోనని ఉత్కంఠ నెలకొంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## అన్నదాతలు వాన కోసం

### ఆకాశంవైపు ఆశగా ఎదురుచూపులు




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీజన్ ప్రారంభమై పక్షం రోజులు దాటినప్పటికీ ఈ ఏడాది వాన జాడ కనిపించడం లేదు. దీంతో ఇప్పటికే విత్తనాలు విత్తుకున్న రైతులు, విత్తనాలు తెచ్చి పెట్టుకున్న అన్నదాతలు వాన కోసం ఆకాశంవైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఈ వానకాలం నైరుతీ రుతుపవనాలు మే నెల చివరిలోనే రాష్ట్రాన్ని తాకాయి. ఈ ఏడాది సాధారణ వర్షపాతం తథ్యమని వాతావరణ శాఖ గత రెండు నెలల ముందుగానే ప్రకటన చేసింది. గతంలో కురవనన్ని వర్షాలు కురుస్తాయని కొందరు అధికారులు సైతం అనేకమార్లు ప్రకటించారు. దీంతో అన్నదాతలు పులకరించిపోయారు. వ్యవసాయ పనులు ముందస్తుగానే ప్రారంభించుకోవచ్చని సంబురపడ్డారు. ఖమ్మం జిల్లావ్యాప్తంగా రైతులు వానకాలం సాగుకు అన్నీ సిద్ధం చేసుకున్నారు. కానీ.. పరిస్థితి మాత్రం అనుకున్నదానికి విరుద్ధంగా కనిపిస్తున్నది. పైగా ఎండాకాలం కొట్టినట్టే ఎండలు దంచికొడుతున్నాయి. మృగశిర కార్తె ముగింపునకు వచ్చినా రుతుపవనాల జాడ కరువైంది. దీంతో అన్నదాతలు వర్షాల కోసం కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. వరుణుడు కరుణించకపోవడంతో కలవరపడుతున్నారు.

## ఆర్టీసీ బస్సులో శాశ్వత ఉచిత బస్సు ప్రయాణం




ఏప్రిల్ 15వ తేదీన గర్భిణి అయిన సువర్ణమ్మ ను ఆశావర్కర్ మల్లికాంతమ్మ వైద్యపరీక్షల నిమిత్తం జిల్లా కేం ద్రంలోని ప్రభుత్వ ఆస్ప త్రికి తీసుకెళ్లింది. అక్కడ పరీక్షల అనం తరం తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు నాగర్ కర్నూల్‌లో హైదరాబాద్-2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో కొల్లాపూర్‌కు బయలు దేరారు. మార్గమధ్యలో పెద్దకొత్తపల్లి సమీపాన సువర్ణ మ్మకు పురుటినొప్పులు అధికం కావడంతో తోడుగా వచ్చిన ఆశావర్కర్ మల్లికాంతమ్మ బ స్సులోని ప్రయాణికులను కిందకుదించి, ఆ మెకు పురుడుపోసింది. ఆడపిల్ల జన్మించింది. అందుకుగాను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బస్సులో జన్మించిన బాలికకు ఆర్టీసీ బస్సులో శాశ్వత ఉచిత బస్సు ప్రయాణం కొనసాగిం చేలా పాస్ జారీ చేశారు. అదే విధంగా ప్రసవం చేసిన ఆశావర్కర్ మల్లికాంతమ్మకు ఏడాదిపాటు ఉ చితంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు బస్సు పాస్‌ను జారీచేశారు. వీరిద్దరికి బుధవారం స్థా నిక డిపోమేనేజర్ ఉ మాశంకర్ ఉచిత పాసు లను తమ కార్యాలయంలో అందజేశారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ చేస్తున్న సేవల గుర్తించి ప్రజలు సంస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు గుడ్ న్యూస్




ఇంజనీరింగ్ విద్యార్థులకు గుడ్ న్యూస్. ఇంజనీరింగ్ విద్యార్థుల ఫీజు పెంచడంపై తెలంగాణ సర్కార్ బ్రేక్ వేసింది. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్?ఆర్సీ) సమావేశమైంది. దీనిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై చర్చించారు. రానున్న 2025-27 మూడేండ్ల బ్లాక్ పీరియెడ్?కు ఫీజులను నిర్ణయించాల్సి ఉంది. అయితే, టీఏఎఫ్ఆర్సీ అధికారులు సక్రమంగా ఫీజుల ప్రతిపాదనలు చేయకపోవడంతో, ఈ ఏడాది ఫీజుల పెంపును ఆపేయాలని డిసైడ్ అయినట్టు తెలిసింది. ఇప్పటికే అన్ని కాలేజీల్లో ఫీజుల పెంపుపై ప్రతిపాదనలు రెడీ చేయగా, దానిపై సమీక్షించేందుకు గానూ ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఆ తర్వాతే ఫీజుల పెంపుపై నిర్ణయించాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇటీవల ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజులపై సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో సమావేశం జరగ్గా, ఫీజుల పెంపు సరిగా లేదని ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ




**నిజాంపేట జూన్ 19 (మన వార్త ప్రతినిధి నరేందర్)** నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజ్ పల్లి లో గ్రామంలో ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి తోత్తోల గణేష్ ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులకు గురువారం ఉచిత నోట్ పుస్తకాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మా గ్రామంలో మా పాఠశాల ను కాపాడుకుందాం అనే ఉద్దేశంతో నా వంతు సహాయాన్ని అందించామని. మున్ముందు పాఠశాల ప్రగతి కి అన్ని విధాలా ముందుటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కృష్ణా గౌడ్, ఉపాధ్యాయులు రాజు, గ్రామ కార్యదర్శి రాములు, చంద్రశేఖర్,నరేష్, ఆంజనేయులు, రామచెంద్రం, ప్రభాకర్,శ్రీనివాస్, స్వామి, నరేందర్,మల్లయ్య, లింగం, మహేష్ ,కందూరి, ప్రవీణ్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నిజాంపేట జూన్ 19 (మన మార్త ప్రతినిధి నరేందర్)** నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ పార్టీని తన భుజస్కందాలపై వేసుకుని నడిపిస్తున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగరుగుల శ్రీనివాస్,వినోద్ నాయక్,చల్మెటి శివప్రసాద్, గట్కా శ్రీనివాస్ గౌడ్,కొమ్మట ఎల్లం,నాగరాజు,గవ్వల నరేష్, ప్రశాంత్, రాజు,బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# సూరారంలో భూభారతి రెవెన్యూ సదస్సు



**చిన్న శంకరంపేట జూన్ 19 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చిన్న శంకరంపేట మండలంలోని 17 రెవెన్యూ గ్రామాలకు గానూ నేటికీ 16 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి చేసుకోవడం జరిగిందని, దీనిలో భాగంగా 15 రెవెన్యూ గ్రామాలలో 1736 దరఖాస్తులు భూ సమస్యలపై తీసుకోవడం జరిగిందని తహసిల్దార్ మన్నన్ అన్నారు, చిన్న శంకరం పేట మండలం సూరారం గ్రామంలోని రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సును స్థానిక తహశీల్దార్ మన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మన్నన్ మాట్లాడుతూ చిన్న శంకరంపేట మండలంలోని 17 రెవెన్యూ గ్రామాలకు గాను నేటికీ 16 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి చేసుకోవడం జరిగిందని 1736 మంది సమస్యలపై దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు, ఈనెల మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని చివరి రోజు అయిన రేపు మడూర్ రెవెన్యూ గ్రామ పరిధిలో రెవెన్యూ సదస్సును నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఏవైనా భూ సమస్యలు ఉంటే సంబంధించిన పత్రాలును తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్ తోపాటు డిప్యూటీ తహసిల్దార్ ప్రభుదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదానం కు దాతల విరాళం..



**వేములవాడ , జూన్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు)** న్యూ ఢిల్లీ లో ప్రస్తుతం నివాసముంటున్న బోయినపల్లి మండలం వరదవెల్లి వాస్తవ్యులైన పీచర శ్రీహర్ష, సుప్రీంకోర్టు అడ్వకేట్ కుటుంబ సమేతంగా వారి స్నేహితులైన శ్రీ కృష్ణ కుమార్ తో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ నిత్యాన్నదానం ట్రస్టు కు పీచర శ్రీహర్ష రూ. ఒక లక్ష మరియు వారి స్నేహితులు మరొక సుప్రీంకోర్టు అడ్వకేట్ శ్రీ కృష్ణ ఒక లక్ష రూపాయలు విరాళం గా పరిపాలన విభాగ సహాయ కార్యనిర్వహణాధికారి శ్రవణ్ కు అందజేశారు.

## ప్రతి రోజు యోగా సాధనతో ఆరోగ్యం యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న ఐడీఓసీలో దశాబ్ది ఉత్సవాలు..



**వేములవాడ , జూన్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు)** నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంగా ఉంటారని ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బీ శ్రీనివాస్ టీ స్వప్న పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఉదయం కామన్ యోగా ప్రోటోకాల్ పై జిల్లా అధికారులు, సిబ్బందికి ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి శ్రీనివాస్ టి స్వప్న యోగ ఆసనాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు, ప్రాణాయామం ముద్రలు ధ్యానము తదితర అంశాలపై వివరిస్తూ.చేయించారుప్రతి రోజు యోగా చేయడం వలన కలిగే లాభాలు, ఆరోగ్యం ఆనందం ఎలా పొందవచ్చు వంటి వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రామ్ రెడ్డి, ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ, డాక్టర్ సౌమిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ స్వరూప ,డాక్టర్ కళ్యాణి, డీపీఎం తిరుపతి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించిన అధికారులు



**నిజాంపేట జూన్ 19 (మన వార్త ప్రతినిధి నరేందర్)** నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్, నగరం, గ్రామాలలో గురువారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం చేపట్టి ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేసుకోవడం కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, త్వరగా నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని వారు లబ్ధిదారులకు సూచించారు,ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాజిరెడ్డి, గ్రామ కార్యదర్శులు మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, ప్రశాంత్ గౌడ్,హౌసింగ్ ఏఈ సంధ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామచందర్ నాయక్,భాగ్యలక్ష్మి,గూగులోత్ రవి,పాత్లోత్ శంకర్, ధరావత్ విట్టల్,మైపాల్,తదితరులు పాల్గొన్నారు.


# ప్రైవేట్ పాఠశాల బస్సులను తనిఖీ చేసిన ఎంవీఐ ఎస్ఐ




**చిన్న శంకరంపేట జూన్ 19 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులను, వాటికీ సంబంధించిన పత్రాలను స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తో కలిసి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి తనిఖీలు చేపట్టారు, బస్సులకు సంబంధించిన ఫిట్నెస్ను వారు పరిశీలించారు, అనంతరం వారు వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన బస్సులను వాటికి సంబందించిన పత్రాలను పరిశీలించడం జరుగుతుందని, బస్సులలో చిన్నపిల్లలు ఎక్కువగా ఉంటారని వాహనాన్ని జాగ్రత్తగా నడపాలని, అతివేగంగా నడిపిన, ఆజాగ్రత్తగా నడిపిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారన్నారు,

## కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో చదివిన విద్యార్థులకు ఉన్నత ర్యాంకులు ఉన్నత మార్కులు







**వేములవాడ జూన్ 19 (మన వార్త ప్రతినిధి)**

**వేములవాడ:** వేములవాడ లోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లోచదివిన విద్యార్థులు సంకు ఫణిశ్వర్ సంకు రాజు కు ఆల్ ఇండియా లెవల్ మెడికల్ నీట్ ర్యాంకులో 3373 ర్యాంకు సాధించడం జరిగింది మన తెలంగాణలో 100 లోపు ర్యాంక్ వచ్చే అవకాశం ఉంది అని అలాగే ఉన్నతమైన గాంధీ మెడికల్ కాలేజీలో సీటు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు, కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో చదివిన బొల్లవరం చంద్రిక రాజేశ్వరి రంగారావుకి ఆంధ్రప్రదేశ్ పదవ తరగతి ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ 600 మార్కుల గాను595 మార్కులు సాధించడం జరిగింది ఇలాంటి ఎన్నో విద్యార్థులకు ర్యాంకులకు మార్కులకు వేదికగా కిడ్స్ కాన్వెంట్ స్కూల్ నిలుస్తుంది కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో చదివిన విద్యార్థులు గొప్ప గొప్ప ఉద్యోగాలలో గొప్ప గొప్ప హోదాలో ఉండడం జరిగింది మంచి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కియాజమాన్యానికి వారి తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు

# రక్తదాన శిబిరం నిర్వహించిన ఎస్బిఐ




**జహీరాబాద్, జూన్ 19 (మన వార్త):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వ వార్షికోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణం ఎస్బిఐ ప్రధాన శాఖ ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎస్బిఐ ప్రధాన శాఖ బ్రాంచ్, పస్తపూర్ ఎస్బిఐ బ్రాంచ్, మేనేజర్లు సిబ్బంది పర్యవేక్షించారు. బ్యాంక్ అసోసియేట్స్, ఖాతాదారులు, పాల్గొని రక్తదానం చేశారు. జులై 1 నాటికి ఎస్బిఐ ప్రారంభించి 70 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని మేనేజర్ సంగీత అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని అన్నారు. అనంతరం రక్త దానం చేసిన వారికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఖాయ్ రాత్ అలీ, డాక్టర్ మనోజ్, బ్లాడ్ బ్యాంక్ కౌన్సిలర్ యం విజయ్ కుమార్, స్టాఫ్ నర్స్ సునీత, లాబ్ అసిస్టెంట్ సూర్యప్రకాష్ పాల్గున్నారు.

## కోడెలను నిత్యం పర్యవేక్షిస్తూ, సంరక్షించాలి జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి..




**–గోశాలలకు ఎంపిక చేసిన సిబ్బందికి అవగాహన సదస్సు...**

**వేములవాడ , జూన్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన రెండు గోశాలలోని కోడెలను నూతనంగా ఎంపిక చేసిన సిబ్బంది వాటిని నిత్యం పర్యవేక్షిస్తూ సంరక్షించాలని జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి సూచించారు. వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల, ఆలయానికి సమీపంలోని కట్టకింద గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వారిలో నుంచి పలువురిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ గురువారం అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గోశాలలో నియామకమైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కోడెలు, ఆవుల సంరక్షణపై వివరించారు. ప్రతి రోజు జీవాలకు పచ్చి గడ్డి, ఎండు గడ్డి, దాణా మూడు సార్లు ఇవ్వాల్సి ఉంటుందని, వాటికి నిత్యం పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. జీవాలు ఉండే పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అలాగే వాటి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గోశాలలోని పశువైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గోశాలలో పశువైద్యాధికారి, సహాయకులు, అటెండర్ తదితరు అందుబాటులో ఉంటారని వెల్లడించారు గోశాలలోని జీవాలకు సీజనల్ గా అన్ని టీకాలు వేసేలా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతగా తమ విధులు నిర్వర్తించి జీవాలను సంరక్షించాలని స్పష్టం చేశారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ , జూన్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు.

## శివసేన పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం....



**-పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి...**

**-లేని పక్షంలో పరిశ్రమలను ముట్టడిస్తామని శివసేన డిమాండ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న అన్ని పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని , స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వని పరిశ్రమలను ముట్టడిస్తామని.. శివసేన సత్తా చాటుతామని శివసేన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బాతరాజు వెంకటేష్ పూస శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం రోజు స్థానిక జి ఎం కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తులు శివసేన యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకుంది నీళ్లు , నిధులు , నియామకాల కోసం , కానీ నేడు స్థానికేతరులకు ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని , స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పరిశ్రమల యాజమాన్యాలు నాటకాలు ఆడుతున్నారని దీనిని శివసేన తీవ్రంగా పరిగణించి ఉద్యమాలకు సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ప్రముఖ్ శివ , ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వినోదుల నరసింహ్మారావు , జిల్లా నాయకులు ఏర్వ వెంకటయ్య , తత్తరి ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్



**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...**

**-క్యాంపు ఆఫీస్ లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు...**

**జగిత్యాల జిల్లా: జూన్ 19: మన వార్త ప్రతినిధి (తొవిటి వెంకటస్వామి)**

మన ప్రియతమ నేత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, దేశ భవిష్యత్ నాయకులు, లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీయే నని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని కొనియాడారు. త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి చేపట్టే అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారన్నారు.ఎస్సారెస్పి ప్రాజెక్ట్ పునాది వేసింది రాహుల్ గాంధీ గారి తాత జవహర్ లాల్ నెహ్రూనన్నారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన ఎల్లప్పుడు నిలబడి వున్నాడని ఉన్నారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియా పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



**-జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్...**

**జగిత్యాల జిల్లా: జూన్ 19 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహనా పొందాలని ఆదిశగా మన ప్రయత్నాలు సాగాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎన్. శ్రీనివాస్ కోరారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా నివారణ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల గవర్నమెంట్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా జన్యుపరమైన వ్యాధి అని దీనిపైన ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ముందస్తు పరీక్షల ద్వారా గుర్తి%శీ%చి చికిత్స చేయడం అత్యవసరం అని ఆయన తెలిపారు. మామూలుగా ఎర్ర రక్త కణాల జీవితకాలం 100 నుంచి 120 రోజులని కానీ సికిల్ సెల్ ఎనీమియా బాధితులలో ఎర్ర రక్త కణాల ఆకారము కొడవలి లాగా వంపు తిరిగి ఉంటుంది అవి చిన్న రక్తనాళాల గుండా ప్రవహించినప్పుడు ఒత్తిడికి తట్టుకోలేక 10 నుంచి 20 రోజులలో కణాలు చనిపోతాయని తెలిపారు. అందువలన పేషెంట్లకు వారి కుటుంబ సభ్యులకి సంబంధించిన లేదా సేమ్ బ్లడ్ గ్రూప్ కు సంబంధించిన రక్త కణాలను డైరెక్ట్ గా ఎక్కించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ఘనంగా జన్మదిన వేడుకలు



**జగిత్యాల జిల్లా: జూన్ 19 మన వార్త ప్రతినిధి (తోవీటి వెంకటస్వామి)**

కేంద్రంలో నీ ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.అనంతరం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యంగా ఈరోజు రాహుల్ గాంధీ జన్మదినం మనందరికీ కూడా శుభదినంగా భావించాలి.అలాగే మన సహచరుడు అయినటువంటి రమేష్ రావు జన్మదినం కావడం రమేష్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అనంతరం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మాజీ సర్పంచులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ మరియు వివిధ విభాగాలు వివిధ హొదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయ ఉద్యోగులను దూర ప్రాంతాలకు బదిలీ చేయడం తగదు



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రధాన దేవాలయ ఉద్యోగులను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడం తగదని రాష్ట్ర ప్రధాన దేవాలయ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గజ్వేల్ రమేష్ బాబు అన్నారు.గురువారం రోజు యాదగిరిగుట్టలో దేవాలయ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో పెద్ద దేవాలయాలు అయిన యాదగిరిగుట్ట , వేములవాడ , భద్రాచలం , కొండగట్టు , బాసర , కొమురవెల్లి దేవాలయాలకు చెందిన ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ హాజరై మాట్లాడుతూ దేవాలయాలలో మతపరమైన అర్చక ఇతర సిబ్బందిని ఉన్నతాధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని , ఇది తగదని అన్నారు. దేవాలయాల ఉద్యమాలను కూడా టీఎన్జీవో ఉద్యోగులుగా అక్కున చేర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. దేవాలయాల ఉద్యోగుల బదిలీలను తక్షణమే నిలిపివేసి వారిని మాతృ సంస్థలకు పంపించాలన్నారు. ఆయా దేవాలయాలలో 30 శాతం స్లాబ్ ను ఎత్తివేయాలని ఎస్టా బ్లిష్మెంట్ చార్జీలు తీసేయాలని..అదే విధంగా 261,888 జీవోలను సవరించాలన్నారు. ప్రధాన దేవాలయాల వారికి కూడా చిన్న దేవాలయాల వారికి వచ్చే విధంగా బెనిఫిట్స్ లేవని తక్షణమే హెల్త్ కార్డ్స్ ఇతర అన్ని రకాల బెనిఫిట్స్ అందించాలన్నారు. గ్రాట్యుటీ మెడికల్ కార్డులు తదితరవి పెద్ద దేవాలయాల వారికి కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అందించాలన్నారు. అలాగే ఉన్నతాధికారులు కొందరు దేవాలయాల ఉద్యోగులను విభజించి పాలించారనే ధోరనితో వ్యవహరిస్తున్నారని..ఇది తగదని అన్నారు. దేవాలయాలలో జరిగే బదిలీలు రాజకీయ బదిలీలనని వాటిని తక్షణమే నిలిపివేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాడుతామని అవసరమైతే మరోసారి ముఖ్యమంత్రిని కలిసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆరు దేవాలయాలలో ఉన్న సమస్యలపై ఉద్యోగులు రాష్ట్ర నాయకులకు వినతిపత్రం ద్వారా తమ సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్. , వేములవాడ అధ్యక్షులు కూరగాయల శీను , భద్రాచలం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , బాసర అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ , కొండగట్టు అధ్యక్షులు చందు , కొమురవెల్లి అధ్యక్షులు మల్లికార్జున శర్మ , టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి , యాదగిరిగుట్ట నుండి జై కృష్ణ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా పని చేయాలి...



**-భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం..**

**-జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని , అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్ధకత చేకూరి , భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. గురు వారం రోజు మినీ మీటింగ్ హాల్ లో రెవిన్యూ డివిజనల్ అధికారులు , అన్ని మండలాల తాసిల్దార్లతో రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని..వాటిలో ఎన్ని పరిష్కరించారని మండలాల వారిగా సమీక్షిస్తూ వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసి తద్వారా నోటీసులు జారీ చేయాలన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ , భూ సంబంధిత సమస్యల మార్పులు చేర్పులు తదితర భూ సమస్యలు పరిష్కరించుట కొరకు పాత ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సంబంధిత పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగియున్నందున క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని , దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి , చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి , అన్ని మండలాల తహసిల్దార్ లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారానే శాశ్వత పరిష్కారం...



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రోజు భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామంలో భూ భారతి రెవిన్యూ సదస్సులో పాల్గొని జరుగుతున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి..వాటిని ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారా అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ , హెల్ప్‌డెస్క్ , రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సదస్సులో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని , సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. భూ భారతి చట్టంలో రైతుల సమస్యలు తప్పనిసరిగా పరిస్కారం అవుతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### వెంకటాపురం సాయి దత్త కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనకార్పొరేటర్

## సబిత అనిల్ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభం



మల్కాజిగిరి జిల్లా జూన్ 19 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని : అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురం డివిజన్‌లోని సాయి దత్త కాలనీలో సుమారు రూ.9 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రోడ్డు పనులకు శుభారంభం చేసి కాలనీలో సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోకుండా బాక్స్ డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలని అభ్యర్థించారు. అలాగే కాలనీలో ఉన్న సర్వే నెం. 338/341లోని 225 గజాల కమ్యూనిటీ హాల్ స్థలాన్ని పరిరక్షించాలని కోరగా, ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులను ఆదేశించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం సహాయ అధికారి అరుణ్, కాలనీవాసులు షేక్ కైరునిస బేగం, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, ప్రభాకర్, సురేష్ శంకర్, శ్రీనివాసులు, నేమూరి శ్రీధర్ గౌడ్, శరణ్ గిరి, యాదగిరి గౌడ్, రాము, సోమయ్య, ఇతర బిఆర్ఎస్ కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై పోస్టులు పెట్టే ముందు



**బాధ్యతాయుక్తంగాహా ఆలోచించాలి..**

**శేరిలింగంపల్లి జూన్ 19 (వాన వార్త ప్రతినిధి)** సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పై తప్పుడు, అసభ్య, దుష్ప్రచార పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలంటు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, చంద్రశేఖర్ రెడ్డి కట్లా, సైబర్ క్రైమ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,ని కలిసి, ఫిర్యాదు చేశారు, సోషల్ మీడియా అనేది స్వేచ్ఛా భావప్రకటన వేదికహా ప్రజలను తప్పుదారి పట్టించేది లేదా నాయకులను అవమానించే వేదిక కాదు అని అంటూ,రేవంత్ రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులపై పోస్టులు పెట్టే ముందు బాధ్యతాయుక్తంగా ఆలోచించాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో టీపీవైసీ రాష్ట్ర సోషల్ మీడియా సహ యోజకులు దుర్గం శ్రీహరి గౌడ్,రాజన్,మరియు శేరిలింగంపల్లిహా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

## మల్కాపూర్ లో ఘనంగా ముగిసిన జాతర ఉత్సవాలు



**తూప్రాన్ జూన్ 19(మన వార్త ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో నాలుగు రోజులపాటు జరిగిన గ్రామ దేవతల జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. చివరి రోజు దుర్గామాత ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలతోపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు ఓడిబియ్యం సమర్పించారు. అనంతరం జరిగిన గావు రంగాల కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. తూప్రాన్ ఎస్ఐ శివానందం జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ మహాదేవి నవీన్, తాజా మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటమ్మ, మాజీ సర్పంచులు మామిల్ల నరసింహులు, జిన్న స్వామి, పుష్పలత భూపాల్, గ్రామ పెద్దలు పిట్ల చంద్రయ్య, పాప నరసింహులు, జింక శేఖర్, జిన్న రమేష్, కాస సత్యం, జిన్నా బాలయ్య, అశోక్, తిరుపతి, కృష్ణ, బాపురాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అవగాహన ర్యాలీ




**-పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో రోడ్ సేఫ్టీ స్లోగన్స్..**

**మల్కాజ్గిరి జిల్లా జూన్ 19 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దేవరయంజాల్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులతో ట్రాఫిక్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 220 మంది విద్యార్థులు పాల్గొని పలురోడ్డు భద్రత నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ, గ్రామస్థులకు మరియు ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా సందేశాన్ని ప్రసారం చేశారు. ఈ అవగాహన ర్యాలీలో ఏసిపి వెంకట్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని,ప్రతి ఒక్కరూ అవగాహనతో వాహనాలు నడిపించాలని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ.నాగరాజు (అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్) మాట్లాడుతూ."వీధుల్లో, ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియమాలను పాటించకపోతే ప్రమాదాల రిస్క్ పెరుగుతుంది. అందుకే యువతతో కలిసి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. భవిష్యత్ తరాల భద్రతకు ఇది కీలకం." అని తెలిపారు. గ్రామస్థులు మరియు పాఠశాల సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ శాఖ చేసిన ఈ ప్రయత్నాన్ని ప్రశంసించారు. రానున్న రోజుల్లో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అధికారులు తెలిపారు.

## బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి



**హనుమకొండ జూన్ 19(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు బీసీ విద్యార్థులకు ఎలాంటి షరతులు లేకుండా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలనే ప్రధాన డిమాండ్ తో జూన్ 21న హనుమకొండ ఏకశిలా పార్క్ నందు జరిగే బీసీల సత్యాగ్రహ దీక్షని విజయవంతం చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు పిలుపునిచ్చారు. దార బోయిన సతీష్ అధ్యక్షతన సుబేదారి లో జరిగిన బీసీ నాయకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ ర్యాంకుతో సంబంధం లేకుండా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలి,పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం ద్వారా విదేశాలకి పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300 నుండి రెండు వేలకు పెంచాలి సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్ లతో జరిగే బీసీల సత్యాగ్రహ దీక్ష కి జిల్లా వ్యాప్తంగా ఉన్న కుల సంఘాలు బీసీ సంఘాలు,విద్యార్థి సంఘాలు ప్రజా సామాజిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నూతనకంటి ఆనందం, డాక్టర్ పాలడుగుల సురేందర్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**శంకరపట్నం:జూన్19(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ,ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి,బీసీసెల్ ప్రెసిడెంట్ రెడ్డి పవన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్,మండల మహిళా అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎండి షారుఖ్,నాయకులు ఉప్పుగల్ల మల్లారెడ్డి,ఎండీ ఇసామోద్దీన్ వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెలికాం కాలనీలో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి జిల్లా జూన్ 19 మన వార్త జిల్లా ప్రతినిధి** :అల్వాల్ జిహెచ్ఎంసి పరిధి లోనివెంకటాపురం డివిజన్‌లోని టెలికాం కాలనీలో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. సుమారు రూ. 1.50 లక్షల వ్యయంతో లాన్ మరియు పాత్ వే పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ కాలనీవాసుల నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పార్క్ అభివృద్ధిలో భాగంగా టూల్ రూమ్ నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా భూదేవి నగర్ ఎంఎంటీఎస్ స్టేషన్‌కు టెలికాం కాలనీలోనుంచి వెళ్లే మార్గాన్ని పునరుద్ధరించాలని, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీని పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ మాట్లాడుతూ,వెంకటాపురం డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి కొనసాగుతుంది. త్వరలో సీనియర్ సిటిజన్ల కోసం స్పోర్ట్స్ మెటీరియల్ కూడా అందించబడుతుంది, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ విభాగం యూబిడీ మేనేజర్ ప్రవీణ్, భాస్కర్, కాలనీవాసులు కె.వి. రమణ రెడ్డి, సంజయ్ కిరణ్, ప్రమోద్ కుమార్, బ్రహ్మాచారి, జగన్నాథ్ రెడ్డి, పురుషోత్తం రావు, శోభ, సాయి కుమారి, ధనలక్ష్మి, లతా, చంద్రకళ, లక్ష్మి, ఆశ, తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, ప్రభాకర్, సురేష్ శంకర్, శ్రీనివాసులు, నేమూరి శ్రీధర్ గౌడ్, శరణ్ గిరి, సూర్య ప్రకాష్ రెడ్డి, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, రాము, సోమయ్య, మనోజ్ తదితర బీఆర్ఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జూన్ 19(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం,డీ, ఇ సెక్షన్లతోపాటు ఎలక్షన్ సెల్,మినీ కాన్ఫరెన్స్ హాల్,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్,చైల్డ్ కేర్ సెంటర్, రికార్డు రూమ్,ఎన్ఐసి,వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను కలెక్టర్ పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్,ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆకుల ఆగవ్వను ఆగం చేసింది కేసీఆర్.....



**-ఆగవ్వకు ఇందిరమ్మ ఇంటి పత్రం..ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయల అందజేత...**

**-ఫామ్ హౌస్ కోసం వాసాలమర్రి ప్రజలను మోసం చేసిన కేసీఆర్...**

**వాసాలమర్రి ప్రజల అసురు ఉసురు కెసిఆర్ కుటుంబానికే...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పేదవారి సొంత ఇంటి కళ నెరవేర్చాలనే ఆశయంతో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వాసాలమర్రి గ్రామంలో మొదటి లబ్ధిదారు ఆగవ్వకు ఇందిరమ్మ ఇంటి పత్రం , ఒక లక్ష రూపాయల చెక్కును మంత్రి అందజేశారు. ఆనాటి పాలనలో వాసాలమర్రిని అభివృద్ధి చేస్తామని చెప్పి చేయలేక పోయిన అభివృద్ధి పనులను ఇందిరమ్మ హయాంలో వాసాలమర్రి గ్రామంలో ఉన్న అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. పేదవారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం ప్రతి పేదవారికి 200 యూనిట్ ల వరకు ఉచిత కరెంటు , 500 రూపాయలకే గ్యాస్ , మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం , పేదవారికి జబ్బు వస్తే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు నాణ్యమైన వైద్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవారు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం ప్రతి పేదవానికి సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెస్ చార్జీలు 40 శాతం పెంచడం జరిగిందని , ఆడపిల్లలకు కాస్మోటిక్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు. ప్రతి పేద వారి కళ నెరవేరాలని నాలుగున్నర లక్షల ఇల్లు మొదట విడుదల ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి 4 విడతలుగా మొదటిగా పునాది వేయడంతో లక్ష రూపాయలు అర్హులైన లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని , స్లాబ్ లెవల్ కట్టడం లోపే మరో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని , స్లాబ్ వేయడం తోనే రెండు లక్షలు జమ చేయడం జరుగుతుందని , ఇల్లు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల వరకు ప్రతి లబ్ధి దారులకు ప్రభుత్వం విడతల వారీగా ఇవ్వడం జరుగు తుందన్నారు. అనంతరం మంత్రి భువనగిరి మండలం బండ సోమారం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసిన గ్రామంలో పూర్తి కావస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ బండు శోభారాణి , మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్లు చైతన్య మహేందర్ రెడ్డి , రేఖ బాబురావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , ప్రజా ప్రతినిధులు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పంపులలో కనీస సౌకర్యాలు కరువు



**-మంచినీరు,మూత్రశాలలు,ఎయిర్.వంటి కనీస సౌకర్యాలు అందించని నిర్వాహకులు..**

**వరంగల్ జిల్లా జూన్ 19(మనవార్త ప్రతినిధి ):** పెట్రోల్ పంపులు వినియోగదారులకు సరైన సేవలు అందించడంలో పూర్తిగా విఫలమైతున్నప్పటికీ పట్టింపు లేని అధికారులు కనీస వసతులు పెట్రోల్ బంకులో కల్పించడం లేదు వరంగల్ నగరంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల్లో మంచినీటి సౌకర్యం యూరినల్స్ ఎయిర్ పెట్టడం వంటి దాదాపు ఒకటి రెండు మినహా ఎక్కడ కూడా వినియోగదారులకు సేవలు అందించడం లేదు పోచమ్మ మైదాన్ సెంట్రల్ జైల్ భద్రకాళికి వెళ్ళు దారిలో ములుగు రోడ్డు వద్ద మిల్స్ కాలనీ ఉరుసు హనుమకొండ కాజీపేట మడికొండ వంటి ప్రాంతాల్లో నగర పరిధిలో నిర్వహిస్తున్న పెట్రోల్ పంపుల్లో కనీస సౌకర్యాలు కూడా ఉండడం లేదు. పెట్రోల్ పంపులు నిర్వహణ నిబంధనల ప్రకారం వినియోగదారులకు అలాగే బాటసారిలకు మూత్రశాలలు మంచినీరు వాహనాల్లో ఎయిర్ పెట్టేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. కానీ పెట్రోల్ పంపు నిర్వాహకులు ఇవేమీ లేకుండా మంచినీరు తమ వద్దనే ఉంచుకుంటూ మూత్రశాలలకు తాళాలు వేస్తూఎయిర్ మిషన్ పనిచేయడం లేదని గాడుకు పెట్టేవారు లేరని వినియోగదారులకు తెగేసి చెబుతున్నారు. వినియోగదారులు ఫిర్యాదు చేసినప్పటికీ ఆయా పంపుల మీద అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఇక పెట్రోల్ సంగతి సరాసరి ఎంత పోస్తున్నారు. కొలతల ప్రకారం వస్తున్నారా లేదా క్వాలిటీ కంట్రోల్ చూడాల్సిన అధికారులు చూడడం లేదు దానివల్ల వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు దీనిపై పెట్రోల్ పంపులు వినియోగదారులకు అందించవలసిన సేవలపై అధికారులు క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. ఒకవేళ మూత్రశాలలు ఉన్నప్పటికీ అవి సిబ్బంది కోసమే వాడుతూ వినియోగదారులకు అందుబాటులో ఉంచడం లేదు. మంచినీరు కూడా అందుబాటులో ఉంచడం లేదు. దీనిని ప్రశ్నించే వినియోగదారులపై బంకుల్లో పనిచేస్తున్న సిబ్బంది తిరగబడుతున్నారు. దీనిపట్ల ప్రభుత్వం పెట్రోల్ పంపుల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పరిశీలించి వినియోగదారులకు అందించవలసిన సేవలు అందించేలా వారికి ఆదేశాలు జారీ చేస్తూ పెట్రోల్ వినియోగించుకున్న వాహనదారులకు కనీస సౌకర్యాలు అందించే విధంగా అధికారులు పెట్రోల్ పంపు యజమాన్యాలకు సూచనలు జారీ చేసి సూచనలు పాటించని యాజమాన్యాలు సిబ్బందిపై చర్యలు తీసుకునేలా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఐదుగురు విద్యార్థులు ఎంపిక



**తూప్రాన్ జూన్ 19 (మన వార్త ప్రతినిధి, వి. ఆంజనేయులు గౌడ్)**తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల (స్పోర్ట్స్ స్కూల్ ) కు ఎంపిక నిమిత్తం గురువారం తూప్రాన్ మండల పరిధిలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ఎంపిక పోటీలలో జిల్లా స్థాయికి ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాధికారి పార్వతి సత్యనారాయణ తెలిపారు. తెలంగాణ రెసిడెన్షియల్ క్రీడా మైదానంలో నిర్వహించిన పలు అంశాలలో ప్రతిభ కనబరిచి ఐదుగురు విద్యార్థులు ఈనెల 26న మెదక్ అవుట్డోర్ స్టేడియం నందు జిల్లా స్థాయి పోటీలో పాల్గొనడం జరుగుతుందని ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు.

## మల్యాలలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మల్యాల, జూన్ 19( మన వార్త ప్రతినిధి )**


మల్యాల బ్లాక్ ఆఫీస్ వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నుల పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, వెలుమా లక్ష్మారెడ్డి, దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మేక లక్ష్మణ్, దిండు ప్రవీణ్ , కంచర లక్ష్మణాచారి, ఎండి ఇమామ్ కోరపు వెంకటేష్ , నాగులపేట సంజీవ్ , వీరబత్తిని ప్రసాద్, నల్ల తిరుపతిరెడ్డి , కటకం వినయ్, ప్రతాప్, బాబు, మల్లయ్య , నక్కా అనిల్, కంటే అరుణ్, నరసింహారెడ్డి, పొన్నం మల్లేశం, దూడం రామాంజనేయులు, కట్టుకూరి ప్రశాంత్, హరినాథ్, శంకర్ గౌడ్, రామగిరి మురళి, గుర్రం వెంకన్న , భోగరాజు, శంషుద్దీన్ , సల్మాన్ , కోరే రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బిజెపి కుకునూరుపల్లి మండల కమిటీ నియామకం

**గజ్వేల్ జూన్ 19( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

బిజెపి రాష్ట్ర శాఖ, మరియు మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారు మరియు సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ గార్ల ఆదేశాల మేరకు కుక్కునూరు పల్లి మండల కమిటీని నియమించినట్లు కుక్కునూరు పల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనుముల సంపత్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని నియమ నిబంధనలు పాటించాలని మరియు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో మండలంలోని మెజార్టీ స్థానాల్లో గెలిచే విధంగా ప్రతి కార్యకర్త ప్రతిపదాధికారి క్రమశిక్షణతో పనిచేయాలని అన్నారు.కుకునూరుపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులుగా దాసరి స్వామి, మందరాజు, గట్టు అనిల్, సున్నం అశోక్, ప్రధాన కార్యదర్శులుగా బోనాల రాజు ,రెడ్డమైన నాగరాజు, సెక్రటరీలుగా గుర్రాల స్వామి దొంతి సత్తయ్య, బట్టు ప్రేమ్ చందర్ రెడ్డి, రాగం రమేష్ యాదవ్, ట్రెజరీగా మలిపెద్ది రమేష్ మరియు 30 మంది కమిటీ సభ్యులు కమిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం జరిగింది, ఈ కమిటీ తక్షణమే అమలుకు వస్తుందని ఒక ప్రకటన లో తెలిపారు

## ఎమ్మెల్యే సత్యంకు పద్మశాలి కులస్తుల వినతి



**మల్యాల, జూన్ 19(మన వార్త ప్రతినిధి)**

మల్యాల పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్ ఆధ్వర్యంలో కులస్తులందరూ గురువారం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను గంగాధరలోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. పట్టణంలో నిర్మిస్తున్న పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని కుల సభ్యులు తెలిపారు. వినతి సమర్పించిన వారిలో అధ్యక్షులు బోడ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి తాటిపాము రాజేందర్, క్యాషియర్ బండారి అశోక్, డైరెక్టర్లు కటకం శ్రీనివాస్, కొక్కుల సుధాకర్, తాటిపాముల శ్రీహరి, వడ్డేపల్లి రాజయ్య, వేముల సంతోష్, తదితరులు ఉన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం సిద్దిపేట



**గజ్వేల్ జూన్ 19( మన వార్త ప్రతినిధి జీ మురళి )**

ఐ.ఎం.ఏ అసోసియేషన్ ప్రతి నిధులు, డాక్టర్లకు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసే అధికారాలు లేవు డాక్టర్ బి పల్వాన్ కుమార్.తేదీ. 19-6-2025 రోజున ఐ.ఎం.ఏ అసోసియేషన్ ప్రతినిధులు, డాక్టర్లు మొన్న గజ్వేల్ లో నీ కొన్ని ప్రైవేటు ఆసుపత్రులపైన ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు, గారి దృష్టికి రావడం జరిగిందని,వెంటనే దాడులు నిర్వహించిన ఐ.ఎం.ఏ ప్రతినిధులకు, డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని,ప్రైవేటు ఆసుపత్రుల పైన తనిఖీ నిర్వహించే అధికారాలు ప్రతినిధులకు గాని డాక్టర్లకు లేవని, ఇకముందు ఐఎంఏ ప్రతినిధులు గానీ డాక్టర్లు గానీ దాడులు నిర్వహించినట్టయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రైవేట్ ఆసుపత్రి యజమాన్యాలు, ఇకముందు ఐఎంఏ ప్రతినిధులు ఒకవేళ ఆసుపత్రుల పైన దాడులకు పాల్పడితే వెంటనే గారికి సమాచారాన్ని అందించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల పైన, స్కానింగ్ సెంటర్ల పైన , పర్యవేక్షించే అధికారాలు కేవలం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు మాత్రమే ఉంటుందని ఈ విషయాన్ని ప్రైవేట్ ఆస్పత్రుల యజమాన్యాలు గమనించాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో శకునిలా మారిన మైనంపల్లి హన్మంతరావు



**గజ్వేల్ జూన్ 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కాంగ్రెస్ పార్టీలో మైనంపల్లి హన్మంతరావు శకునిలా మారి గ్రూపు రాజకీయాలు ప్రోత్సహిస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నట్లు గజ్వేల్, కొండపాక, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, పరశురాం తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గజ్వేల్ తో పాటు సిద్దిపేట జిల్లాలో గ్రూపు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారి నామినేటెడ్ పోస్టుల భర్తీకి అడ్డం పడుతున్నట్లు ఆరోపించారు. పార్టీ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలను కాకుండా కొందరిని ప్రోత్సహిస్తూ కోటరీ ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేయడం తగదని నిలదీస్తూ, మల్కాజిగిరిలో చెల్లని రూపాయి ఇక్కడ ఎలా చెల్లుతుందని నిలదీశారు. అయితే ఎంపీ ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో 32971 ఓట్లు పెరగగా, మెదక్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నచోట 31538 ఓట్లు ఎందుకు తగ్గాయో...? ఆయన చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే తన నియోజకవర్గ%శీ% మల్కాజ్గిరిలో కూడా మూడో స్థానానికి పడిపోయినట్లు గుర్తు చేశారు. భూస్వామి కుటుంబం నుండి వచ్చిన తూంకుంట నర్సారెడ్డి రాజకీయాల్లో ఆస్తులు, 100కు పైగా వ్యవసాయ పొలాలు కోల్పోగా, గజ్వేల్ లో కెసిఆర్ ను ఎదుర్కొంటూ ప్రతిక్షణం కార్యకర్తలకు అండగా ఉంటున్న ఆయనను టార్గెట్ చేస్తుండడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పెద్దన్నలా వ్యవహరించాల్సిన మైనంపల్లి హన్మంతరావు కొంతమందిని వెంటేసుకుని తిరుగుతూ తన పరువు తీసుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు కాకుండా స్వచ్ఛమైన రాజకీయం చేస్తే తాము ప్రోత్సహించే వారమని, కానీ ఆయనలో ఒక విధమైన అహంకారం, పెత్తందారి పోకడ కనిపిస్తుందని అన్నారు. కాగా నర్సారెడ్డితో పాటు ఇక్కడి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సొంత డబ్బు ఖర్చుపెట్టి పార్టీ పటిష్టతకు కృషి చేస్తుండగా, తమపై పగబట్టిన ఆయన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. అయితే సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ ప్రతిష్ట పెంచాల్సిన ఆయన అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పార్టీని చేజేతులా భూస్థాపితం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పార్టీ అభివృద్ధికి కలసివస్తే సహకరిస్తామని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ అడ్డంకిగా మారితే ఆయన వ్యవహరిస్తున్న తీరును అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొంటూ తాము నామినేటెడ్ పదవుల కోసం ఎవ్వరికి నయా పైసా ఇవ్వలేదని వారు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి మార్కూరు మండల అధ్యక్షులు కనకయ్య జగ్దేవపూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ సీనియర్ నాయకులు సాజిద్ బేగ్ రవీందర్ గుప్తా కుకునూరు పల్లి రవి గుంటుకు శీను గాడిపల్లి శీను జంగం రమేష్ గౌడ్ అజ్గర్ జింక మల్లేశం ఉదెం శ్రీనివాస్ రెడ్డి కన్నా యాదవ్ అరుణ్ బాలు అంజాత్ తోపాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**తూప్రాన్ జూన్ 19(మన వార్త ప్రతినిధి,పి. ఆంజనేయులు గౌడ్ )** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మనోహరాబాద్ , తూప్రాన్ మండలాల బిజెపి కార్యకర్తల వికసిత్ సంకల్ప భారత సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, సి. సి. రోడ్లు, ప్రకృతి వనాలు, స్మశాన వాటికల నిర్మాణం, ఉపాధి హామీ పనుల ద్వారా రహదారులు చేపట్టడం జరిగిందన్నారు, ప్రధానంగా ఆడపిల్లల సంక్షేమం కోసం సుకన్య యోజన, యువకుల కోసం పీఎం. జేజేవై, రైతుల కోసం కోసం పిఎం కిసాన్ యోజన వివిధ రకాల ప్రమాద బీమా పథకాలను పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు, గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు.ఈ సమావేశంలో కోఆర్డినేటర్ నత్తి మల్లేష్ ముదిరాజ్, అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సంఖ్య యాదిగిరి, తూప్రాన్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య, మహిళా నాయకురాలు సీతామాలక్ష్మి, తాటి విట్టల్, మహేష్, స్వర్గం మురళి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ



**గంభీరావుపేట. జూన్ 19 మన వార్త ప్రతినిధి.**

గంభీరావుపేట మండలం లో నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని లింగన్నపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగి స్వామి బీసీసీఎల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజు దేశెట్టి రాజశేఖర్ నక్క ప్రశాంత్ కొత్తపల్లి చంద్రం మైపాల్ శ్రీనివాస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నేస్తం కాంగ్రెస్ హస్తం...



**గంభీరావుపేట .జూన్ 19 మన వార్త ప్రతినిధి.**

గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతుల కన్నీళ్లు తుడుస్తూ రైతుల కళ్ళల్లో ఆనందాన్ని పంచి రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిన సందర్భంగా మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం మరియు టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచుకొని పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు తధానంతరం ఇ రోజు భారతదేశ కాబోయే యువ ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం, మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి హాజరైనారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ముందుకు సాగుతుందని అన్నారు, దేశ చరిత్రలో ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు,గత ప్రభుత్వ హాయంలో తెలంగాణ ప్రజలకు చెందవలసిన సొమ్మును దొర కెసిఆర్ గారు అందిన కాడికి దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్ర వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసిన ఘనత కెసిఆర్ దొరపాలనలో జరిగిందని ఎద్దేవ చేశారు,అదే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం ఒకేసారి రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ అంటూ సంతోషాన్ని వ్యక్తపరిచారు,రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలే ప్రధానంగా రాజకీయ పార్టీలన్నీ కలిసి పనిచేయాలని మరియు సహకరించాలని అన్ని పార్టీల వారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా శంకర్ గారితొ పాటు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫ్యాక్స్ డైరెక్టర్లు, యువ నాయకులు బీసీ సెల్ ఎస్సీ సెల్ మరియు వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ పెద్దలు పార్టీ కార్యకర్తలు వివిధ హొదాలో ఉన్న పార్టీ నాయకులు మరియు అన్ని గ్రామాల కుల సంఘాల సభ్యులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సఫాయి జీతాలు పెంచాలని డిమాండ్



**గంభీరావుపేట. జూన్ 19 మన వార్త ప్రతినిధి.**

రేవంత్ రెడ్డి అప్పుడు మాటిచ్చారు గ్రామపంచాయతీ సిబ్బంది మేము రాంగనే కనీస వేతనాలు పెంచుతాము అని ఆమె ఇచ్చారు ఇవ్వాళ రైతుబంధువేసి సంబరాలు చేసుకుంటున్నారు గ్రామపంచాయతీ సిబ్బంది ఏం చేశారండీ ఊరు సేవ చేస్తున్నారు మీరు మమ్ముల గుర్తించడం లేదు ఎందుకో అప్పట్లో కేసీఆర్ కూడా ఒక హీనంగా చూశాడు మీరు కూడా అలా చేస్తారా కనీసం మాకు బతకడానికి కనీసం విత్తనాలు పెరుస్తారా మాకు నెలకు 9,500 జీతం రెండు మూడు రోజులు రాకపోతే వేయి 12 రూపాయలు కట్టు చేస్తున్నారు ఎందువల్ల మరి లక్షలు జీతాలు తినేటోళ్లు వాళ్ళు డ్యూటీకి రాకపోతే ఎన్ని కట్ చేస్తున్నారండి గ్రామపంచాయతీ పని కూడా జీతాలు తెలిస్తే మేము కూడా సంబరాలు చేసుకుంటాం కదా మా రేవంత్ వచ్చిండు అని ఎందుకు పట్టించుకోవడం లేదు కెసిఆర్ లాగా మీరు చూడకండి కేసీఆర్ ని తీసేసేయండి ఎందుకు అంటే ఆ పాలన మాకు నచ్చలేదు అందుకనే మా ప్రభుత్వం మేము తెచ్చుకోవాలని మేము తెచ్చుకున్నాము మమ్మల్ని మోసం చేస్తారండి.

## సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండండి-తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్



**తూప్రాన్ జూన్ 19 (మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయు గౌడ్)** సైబర్ నేరాల పట్ల తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తూప్రాన్ డిఎస్పి నరేంద్ర గౌడ్ పేర్కొన్నారు. తన చాంబర్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ రంగా కృష్ణ, ఎస్సై శివానందములతో కలిసి సైబర్ క్రైమ్ అవేర్నెస్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి నరేంద్ర గౌడ్ మాట్లాడుతూ రకరకాల పద్ధతులతో సైబర్ నేరస్తులు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజలు వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి సూచించారు.

## చేబర్తి గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం



**-పట్టించుకోని అధికారులు..**

**మర్కుక్ మండల్ జూన్ (19 మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గత వారం రోజుల నుండి చెత్త బండి రాకపోవడంతో గ్రామస్తులు చెత్తను ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ వేస్తున్నారు.అలా వేయడంతో ఇటీవల వర్షాలు రావడంతో చెత్త మొత్తం తడిచి చెత్త పైన ఈగలు దోమలు వాలుతున్నాయని,అలాగే చెత్త ఉన్న చోట కుక్కల బీభత్సం ఎక్కువైందని అన్నారు.అది గమనించి గ్రామస్తులు ఎన్నిసార్లు పంచాయతీ కార్యదర్శి కి చెప్పినా గానీ తను మాత్రం చెత్త బండిని పంపించడం లేదంటూ గ్రామస్తులు అంటున్నారు.ఇది ఇలానే జరిగితే చెత్త మొత్తం మురిగిపోయి గ్రామ ప్రజలు దోమల బారిన పడే అవకాశం ఉందని,గ్రామంలోని ప్రజలు అనారోగ్యంతో గురై అవకాశం ఉందని వాపోతున్నారు.ఇంతకుముందు సర్పంచ్లు ఉన్న సమయంలో ప్రతి రోజు చెత్త బండి వస్తూ ఉండేదని,ప్రస్తుతం గ్రామంలో సర్పంచ్ పదవి కాలం ముగిసిందని అప్పటినుండి గ్రామంలో ప్రత్యేక అధికారి పాలన కొనసాగుతుందని,ప్రత్యేక అధికారులు వచ్చినప్పటి నుండి గ్రామంలోని సమస్యలు ఎక్కువ అవుతున్నాయి కానీ సమస్యలు పరిష్కారం అవడం లేదని గ్రామ ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి గ్రామంలోని పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**హుజూరాబాద్,జూన్19( మన వార్త ప్రతినిధి):**

దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ,ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఏఐసీసీ అగ్ర నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,యువజన విభాగం,మహిళా అధ్యక్షురాలు,యువజన కాంగ్రెస్,ఎస్సీ ఎస్టీ మైనారిటీ సేవాదళ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దోకూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**జూన్ 19 మనవార్త ప్రతినిధి**

తలకొండపల్లి మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో టపాకాయలు పేల్చి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానినీ చేసేందుకు తగిన కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. మోహన్ రెడ్డి ఓంకారం, రంగారెడ్డి, రవీందర్, అజీమ్ , మాజీ ఎంపిటిసి రాములు,బోల్ల యాదగిరి ముదిరాజ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపీటిసియాదయ్య, హరి మోహన్ రెడ్డి, చిత్తరంజన్, రాజేష్, నరసింహ, పాండు, మల్లేష్, గిరిధర్ రెడ్డి, వెంకటేష్, జనార్ధన్ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, హరే కిషన్, భాను, ప్రవీణ్ రెడ్డి, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కళ్ళల్లో సంతోషం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**– కమలాపూర్ కాసీంపల్లి లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ...**

**కమలాపూర్ మన వార్త ప్రతినిధి ( జూన్ 19)**

కమలాపూర్ మండల కేంద్రం లోని కాసీంపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలకు భూమి పూజ చేసిన అనంతరం ఒడితెల ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో పేదలకు ఎవ్వరికీ అన్యాయం జరగకుండా అందరికీ సమ న్యాయం జరిగే విధంగా ప్రజా పాలన అందించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. కమలాపూర్ లోని కాశీంపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలు అందజేస్తూ వారికి అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాకారం అయిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితెల ప్రణవ్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదల కళ్ళల్లో సంతోషం నింపాలనే ఏకైక ధ్యేయంతో పనిచేస్తున్నాడని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి తీరుతామని ప్రజలు కొంత ఓపిక పట్టాలని ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతాయని అయినా ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, ఆ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా,, మౌటం కుమారస్వామి, నాయకులు పోడేటి బిక్షపతి, వాసాల శ్రీనివాస్,బాలసాని రమేష్, అంకుష్ తదితరులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## విన్నవించినా పట్టింపు లేదు..



**– స్వంత ఖర్చులతో గుంతల రోడ్డుపై డస్ట్ మిక్సింగ్..**

**– అభివృద్ధికి కదిలిన యువకులు...**

**దేవరకద్ర,జూన్19(మన వార్త ప్రతినిధి జి.రవికుమార్)**

వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని ఎర్రగట్టు నుండి అజ్జకొల్లు గ్రామం వరకు బీటీ రోడ్డును వేయాలని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టింపు లేకుండా పోయిందని గ్రామానికి చెందిన వాహనదారులు,ప్రజలు వాపోయారు.వారి బాధలను చూసిన గ్రామ యువకులు కావలి అశోక్ కుమార్,గ్రామ ఆటో యూనియన్ వ్యక్తులు సొంత ఖర్చులను వెచ్చించి ఎర్రగట్టు నుండి అజ్జకొల్లు వరకు రోడ్డుపై ఉన్న గుంతలలో కొన్ని కిలో మీటర్ల మేర వరకు డస్ట్, చిప్స్,మిక్సింగ్ కలిపి వేశారు.గత 5 నెలల కింద కూడా యువకులు కలిసి గుంతలను మట్టితో పూడ్చినప్పటికీ ఇటీవల పడిన వర్షాలకు మట్టి కొట్టుకుపోయి మళ్ళీ రోడ్డుపై గుంతలు పడ్డాయి. దీంతో గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవడంతో వారి వేదనను గ్రహించిన గ్రామ యువకులు గుంతలు పూడ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కావలి అశోక్ కుమార్,షేక్ అశోక్, లక్ష్మణ్,ఆటో డ్రైవర్లు అశోక్, శ్రీను, గుగ్గిల బాలకృష్ణ, రాంచందర్, బోయ రాజు,శివ,బి. మహేష్,విష్ణు,స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అదనపు కలెక్టర్ నగేష్ గౌడ్



**తూప్రాన్ జూన్ 19 (మన వార్త ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)** దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని మెదక్ జిల్లా అదన కలెక్టర్ నాగేష్ గౌడ్ పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సును కలెక్టర్ నగేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను సిబ్బంది వెనువెంటనే ఆన్లైన్లో తప్పులు దొరలకుండా నమోదు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు, ఆర్ ఐ ప్రేమ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య...



**-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేసిన జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి...**

**కాజిపేట్ మండలం జూన్ 19(మనవార్త ప్రతినిధి):**ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్ర హరిష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ. పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు,ఎఐసిసి అగ్రనేత, రాయ్ బరేలి పార్లమెంట్ సభ్యులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు కాజిపేట్ మండలంలోని తరలపెల్లి మడికొండ,కుమ్మరిగూడెం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్ ప్రణయ్, కాజిపేట్ మండల ఉపాధ్యక్షులు భోగి కృష్ణ,దాసరి కార్తీక్ 64,45వ డివిజన్ అధ్యక్షులు సట్ల సదానందం, కుర్ల మోహన్ యూత్ కాంగ్రెస్ సభ్యులు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

## మిత్ర విద్యా భరోసా ప్రారంభించిన మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రకాంత్ రెడ్డి



**కల్వకుర్తి.జూన్ 19. మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలో మిత్ర ఫౌండేషన్త రఫునఎన్నోసేవకార్యక్రమాలుజరుగుతున్నాయి.సామాజిక సేవలో ముందుంటున్న మిత్ర ఫౌండేషన్ మరో కొత్త మిత్ర విద్య భరోసా కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కల్వకుర్తి పట్టణానికి చెందిన అరవింద్ చారి యొక్క ఇద్దరు పిల్లలను శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం లో పదవ తరగతి చదివే వరకు వారి విద్యకు సంబంధించిన అన్ని ఖర్చులను మిత్ర ఫౌండేషన్ భరిస్తుందని పాఠశాలయాజమాన్యానికితెలియజేయడంజరిగింది.విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని మరింత ఉత్తమంగా తీర్చిదిద్దే దిశగా మిత్ర ఫౌండేషన్ విద్యా భరోసా కృషి చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఫౌండర్ చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షులు రసూల్ ఖాన్, పాఠశాల యాజమాన్యం, మిత్ర సభ్యులు శ్రీకాంత్ నేత, నరేష్, శ్రీనేష్, కార్తీక్, హలీం ,తరుణ్, మహేష్ ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

*రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు*

# నోట్ బుక్స్, సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ




**-అందజేసిన కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్..**

**కొడిమ్యాల:జూన్ 19 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకుడు,లోక్ సభ ఫ్లోర్ లీడర్ శ్రీ రాహుల్ గాంధీ గారి 55వ పుట్టిన రోజు సందర్భంగా కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గారి ఆధ్వర్యంలో కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు సీలింగ్ ఫ్యాన్లు, విద్యార్థులకు నోట్ బుక్స్, అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కొడిమ్యాల మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర నవీన్, అంతడుపుల జలంధర్, గుడి రమణారెడ్డి, చిర్ర చింటూ, బొడ్డెల్లి భరత్, తాళ్లపెల్లి విక్రమ్ గౌడ్, జమల్పురి నిఖిల్, గోవికారి గౌతమ్, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి...

**హసన్ పర్తి జూన్ 19(మనవార్త ప్రతినిధి):**హసన్ పర్తి మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన సూదుల రవీందర్ రెడ్డి(59) అనే రైతు విద్యుత్ షాక్ మృతి చెందాడు. మృతుడు రవీందర్ రెడ్డి గురువారం రాత్రి ముచ్చర్ల గ్రామం శివారులోని తన వ్యవసాయ భూమి వద్ద వరి నారుకు నీళ్ళు పెట్టడానికి వెళ్లి విద్యుత్ ఘాతానికి గురై మరణించినట్టు హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చేరాలు తెలిపారు. మృతుడు రవీందర్ రెడ్డికి భార్య,ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# గజ్వేల్ లో చోళ గోల్డ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభం



**గజ్వేల్ జూన్ 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి )**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గజ్వేల్ లో గురువారం చోళ గోల్డ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభించిన జోనల్ హెడ్ సరేష్ , రీజనల్ మురళీధర్, టెక్ ఎవర్ హెడ్ రోజా, గజ్వేల్ బ్రాంచ్ మేనేజర్ భార్గవ్ రెడ్డి,లతొ కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ లో వినియోగదారులకు అందుబాటులో చోళ గోల్డ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభించడం జరిగిందని, అతి తక్కువ వడ్డీకి గోల్డ్ లోన్ ఇవ్వడం జరుగుతుందని,గజ్వేల్ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు, చోళ గోల్డ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని యాజమాన్యానికి అభినందనలు తెలిపిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, తాజా మాజీ కౌన్సిలర్ సహనాజ్ సమీర్ ఈ కార్యక్రమంలో భార్గవ రెడ్డి,శివకుమార్,నాగరాజు, డి శివకుమార్, రమేష్, వినయ్ గౌడ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డు, 19వ వార్డు లలో గర్భిణీ స్త్రీలకు కిట్ల పంపిణీ



**కల్వకుర్తి.జూన్ 19 మనవార్త ప్రతినిధి**

కల్వకుర్తి మున్సిపల్ పట్టణంఉ ప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ 8వ వార్డు,19వ వార్డుల నందు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు,మాజీ కౌన్సిలర్లు సాదిక్ ,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్,కృష్ణ, శేఖర్, మున్సిపల్ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**హసన్ పర్తి జూన్ 19(మనవార్త ప్రతినిధి):**ఏఐసీసీ అగ్ర నేత,ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఆధ్వర్యంలో గురువారం హసన్ పర్తి మండలం భీమారంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య బర్త్ డే కేక్ కట్ చేసి,స్వీట్లు పంచారు. అనంతరం రాజభద్రయ్య మాట్లాడుతూ. భారత దేశంలో అలుముక్కు చీకట్లను చీల్చుకుంటూ ఉదయిస్తున్న సూర్యుడు, భావి భారత ప్రధాని, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్ళ రమేష్ గౌడ్,రావుల రాంబాబు, బొక్క దామోదర్,తాళ్లపెల్లి రమేష్,బన్నీ, ప్రసాద్,దేవేందర్,వడ్డే కుమార స్వామి, ఉసిల్ల నర్సిగరావు,కొండల్ రెడ్డి,కిరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**వెంకటాపురం 19 మనవార్త**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరబాద్రవరం గ్రామంలో గత కొంత కాలంగా ఆరోగ్యం పెరాలసిస్ సమస్యలతో బాధపడుతున్న కట్టం బతకయ్య( 80 ) కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని తెలుసుకున్న జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,వెంకటాపురం మండల కార్యదర్శి బట్ట నాగేందర్ లు తమ వంతు సాయం కింద కట్టం బతకయ్య కుటుంబ సభ్యులకు 4 వేల రూపాయలు,25 కేజీలా బియ్యం బస్తా అందజేసారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ప్రతి ఒక్కరు నీరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కురి రాజు, మాటూరి వెంకటేశ్వర్లు. మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు,సొలం సతీష్, బంద రాములు,పొనగంటి కృష్ణారావు,కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం, కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు కృష్ణమూర్తి, బట్ట పురుషోత్తం, కుంట రఘుబాబు. పోడెం సురేష్. బంద శ్రీకాంత్. మాటూరి నర్సింహారావు,మునిగల సోమరాజు గ్రామస్తులు పాల్గొని అభినందించారు.

# జమ్మికుంటలో రాహూల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, జూన్ 19( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ జాతీయ చైర్పర్సన్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి మాట్లాడుతూ రాహుల్ గాంధీ కి దేశ ప్రధానిగా రెండుసార్లు అవకాశం వచ్చిన వదిలేసి ఈ దేశ ఆర్థిక ప్రతిష్ట కోసం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా చేసి ఆర్థిక వ్యవస్థను చక్కపెట్టే కార్యక్రమం చేశారని గుర్తు చేశారు. జోడోయాత్ర తో దేశం మొత్తం పాదయాత్ర చేసి ఇప్పుడున్న నిరుపేద కుటుంబాల కోసం ఎలాంటి సంస్కరణలు తీసుకురావాలని తెలుసుకొని ఈ దేశంలో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆ ప్రాంతంలో తన ఆలోచన విధానాలతోని ఆ రాష్ట్రాల్లో ముందుకెళుతున్నాయి రానున్న రోజుల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్య, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, మాజీ కౌన్సిలర్స్ దేశిని సదానందం, శ్రీహరి, పిట్టల రమేష్, సీనియర్ దొడ్డె సదానందం, కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పాతకాల అనిల్, లింగారావు, పోతుల శ్రీనివాస్, మైస మహేందర్, పోతిరెడ్డి మల్లయ్య, ఎండి సలీం ,యువజన నాయకులు దొడ్డే నవీన్, శ్రీకాంత్ ,రాజకుమార్, గడ్డం రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభయ మిత్ర గురించి అవగాహన సమావేశం



**వాజేడు జూన్ 19 మానవార్త**

వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పేరూరు, ధర్మారం,అయ్యవారిపేట, కృష్ణాపురం,టేకులగూడం, చంద్రుపట్ల గ్రామాలలోని ప్రజలకు పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై కృష్ణప్రసాద్ పేరూరు రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ విజ్ఞప్తి ,హెచ్చరిక గా ఆయా గ్రామాల ప్రజలు తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలేనని,ట్రిపుల్ రైడ్ (ఒకే ద్విచక్ర వాహనం పైన ముగ్గురు వ్యక్తులు)ప్రయాణించరాదు అలాగే వాహనాలు కు సంబందించిన పేపర్స్ (ఇన్సూరెన్స్ డ్రైవర్ లైసెన్సు వాహన లైసెన్స్ )తప్పని సరిగా కలిగి ఉండవలెను రేపటి నుండి అనగా నేటి నుండి స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి హెల్మెట్ లేని వాహనాలను సీజ్ చేసి ఫైన్ వేయబడును అందరు గమనించగలరు అని తెలిపారు. ఆ సందర్భంగా అబయా మిత్ర అనే పేరుతో పేరూరు గ్రామా ప్రజలకు, రైతులకు యువకులకు మహిళలకు డ్రగ్స్,సైబర్ క్రైమ్ నకిలీ విత్తనాల విక్రయం, పోక్సో యాక్ట్ వివిధ నేరాల పైన అవగాహనా కల్పించి రాంపూర్ గ్రామా యూత్ కి వాలీబాల్ కిట్ పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై కృష్ణప్రసాద్ ఇచ్చారు.

## యోగ ఆసనాలపై విద్యార్థులకు అవగాహన..



**జమ్మికుంట, జూన్ 19( మన వార్త ప్రతినిధి ):** ఆయుష్ కమిషనర్ మరియు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రమీలాదేవి డిపార్ట్మెంట్ అఫ్ ఆయుష్ వారి ఆదేశానుసారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల బాలికలకు యోగ ఆసనాలు గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాల లోని విద్యార్థులకు ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించి, పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రాబోయే వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులపై మరియు వ్యాధులపై అవగాహన కల్పించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ టి రవీందర్ రావు, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ డి సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నదియాఫార్నాజ్, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, యోగ ఇన్స్ట్రక్టర్స్ దేవునూరి శ్రీనివాస్, సత్యసాయిలత, రమ, ఏ ఎన్ ఎం సరళ, రమ, కళ, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ లో మొక్కలు నాటిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్



**చిన్న శంకరంపేట జూన్ 19 (మన వార్త ప్రతినిధి నరేందర్)** ఇతర దేశాల నుండి మన దేశానికి పామ్ ఆయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మన దేశం నుండే ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా రైతులు ఆయిల్ ఫామ్ పంటలను పండించుకొని అధిక లాభాలు పొందాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు, చిన్న శంకరంపేట మండలం లోని ఫామ్ ఆయిల్ మొక్కల మెగా ప్లాంటేషన్ లో భాగంగా ఆయన ఎడ్ల కిష్టయ్య కు చెందిన వ్యవసాయ పొలంలో ఫామ్ ఆయిల్ పంట మొక్కలు నాటారు, ఉద్యాన శాఖ జిల్లా అధికారి ప్రతాప్ సింగ్, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ లు మాట్లాడుతూ పామ్ ఆయిల్ పంటలు వేసినట్టయితే రైతులకు వరి పంట కంటే నాలుగు రెట్లు ఎక్కువగా లాభం ఉంటుందని రైతులు ఫామ్ ఆయిల్ పంటలపై మొగ్గు చూపించాలని ప్రభుత్వం సబ్సిడీపై డ్రిప్పు అందించడం జరుగుతుందని వారు తెలిపారు, ప్రస్తుతం ఇతర దేశాల నుండి పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో ఇతర దేశాలకు పామాయిల్ ఎగుమతి చేసే విధంగా పంటలు పండించుకోవాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి ప్రతాప్ సింగ్, ఉద్యానవన శాఖ హెచ్ఓ సంతోష్ కుమార్, లీవ్ ఫామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ కృష్ణారావు, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, ఏ ఈ ఓ మధులిక, ఉద్యానవన శాఖ మండల ఫీల్డ్ ఆఫీసర్ సుజాత, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సాన సత్యనారాయణ, రాజు రెడ్డి, యాదవరావు, సుధాకర్, సిద్ధిరాములు,చిరంజీవి, రాజాసింగ్, మోహన్ నాయక్, ఉదయ్ కుమార్, ఎడ్ల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల నెంబర్లు కనబడకుండా చేస్తే కేసులే



**జగిత్యాల జిల్లా: జూన్ 19 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**
వాహనాల కొనుగోలు అనంతరం ఆ వాహనానికి ఒక నెంబర్ వస్తుందని ఈ నెంబర్ తో ప్రమాధాలా సమయాల్లో, దొంగతనాల నిర్మూలనలో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఇలాంటి వాహనాల నెంబర్ ప్లేట్లలో నెంబర్లు తొలగించినా, కనిపించకుండా చేసినా కేసులు నమోదు చేస్తామని జగిత్యాల జిల్లాఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా లో పలు ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం 4 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి, కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను గుర్తించేందుకు పోలీస్ అధికారులు , సిబ్బంది వివిధ టీంలు గా ఏర్పడి ఏక కాలంలో ముమ్మర తనిఖీ లు చేసారు. వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 306 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్షరాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయని, కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారన్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీసులకు సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబంధనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేస్తామని ఎస్పి వాహనదారులకు సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ తనిఖీలు నిరంతర జరుగుతాయని, జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పి కోరారు.

## రాజన్న ఆలయనికి ఈఓగా ఐఏఎస్ అధికారిని నియమించాలి




**–ఇంచార్జి ఈఓల వల్ల భక్తులకు ఇబ్బందిపోతు అనిల్ కుమార్....**
**వేములవాడ జూన్ 19 ( మన వార్త ప్రతినిధి కట్కూరి ప్రశాంత్ )**
నియోజకవర్గ బిఆర్ఎస్వీ యువజన నాయకులు పోతు అనిల్ మాట్లాడుతు దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయానికి పూర్తిస్థాయి ఈఓ ఇప్పటి వరకు లేకపోవడం ప్రభుత్వ అసమర్ధతగా భావిస్తున్నాంని ఏటా 138కోట్ల ఆదాయం వస్తున్న రాజన్న ఆలయనికి ఐఏఎస్ అధికారిని ఈఓగా నియమించాలిని ఇంచార్జ్ ఈఓల వల్ల ఆలయంలో పనిచేసే అధికారుల చేతివాటం ఎక్కువైందిని ఇప్పటికే లడ్డు తయారీ విభాగంలో జరిగిన అవినీతితో అధికారుల పనితిరు భక్తులకు అర్ధమైందిని ఏటా కోడె మొక్కుల ద్వారా 28కోట్ల ఆదాయం వస్తున్న మన రాజన్న కోడెలు మృతి భక్తులకు సరైన దర్శన సదుపాయం లేకపోవడం పిఆర్ఓ కార్యాలయ అధికారులు విఐపి ల కోసం పని చేయడం ఇలాంటి వాటి వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయిని రాజన్న ఆలయంలో ఇంతలా అవినీతి జరుగుతుంటే ఎందుకు ప్రభుత్వం సరైన ఈఓను నియమించలేకపోతుందిని వెంటనే ఆలయానికి ఐఏఎస్ అధికారిని నియమించి ఆలయ ప్రతిష్టతను కాపాడాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనుపురం విద్యార్థులకు టీ-షర్టుల పంపిణీ



**వేములవాడ జూన్ 19 ( మన వార్త ప్రతినిధి చేపూరి హరీష్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, ఖో-ఖో టీమ్ విద్యార్థులకు ప్రత్యేకంగా టీ-షర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.విట్టల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “ఆటలు విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి దోహదపడతాయి. ఈ టీ-షర్టులను ఉపయోగించుకుని జాతీయ స్థాయి వరకు ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం” అని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మానువాడ శంకర్ మాట్లాడుతూ, “విద్యార్థులు ఆటల్లో భాగస్వామ్యమై మంచి ప్రతిభ కనబరచాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.రమేష్, దేవేందర్, కామణి రవీందర్, ఎన్.రమేష్, పీఈటీ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. టీ-షర్టులు అందుకున్న విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ, “మేము ఆటల్లో అత్యుత్తమంగా ప్రదర్శన ఇస్తాం” అని ఉత్సాహంగా తెలిపారు.

## హైదరాబాద్ మెట్రో పేజ్ 2 కు అనుమతులు ఇవ్వండి సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్19, మనవార్త.**
హైదరాబాద్ మెట్రో ఫేజ్ కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి విజ్ఞప్తి చేశారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్ అవసరం ఎంతో ఉందని వివరంగా తెలియజేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో వారి నివాసంలో సమావేశమయ్యారు. రూ. 24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో ఫేజ్- సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రజిత




**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్19, మనవార్త.**
పారిశుద్ధ్యంపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు.జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలమేరకు రాబోయే వర్షాకాలంలో ప్రజారోగ్యం, పారిశుద్ధ్యంపై ఉప్పల్ లో చేపట్టిన ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్, గాంధీ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీలోని రోడ్లను ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి చెత్తను ఎత్తివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, డిఈ చందన, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవ్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,మహంకాళి రాజు,అలుగుల అనిల్ కుమార్,నాగారం వెంకటేష్, ప్రేమ్,కుశంగల సతీష్ ముదిరాజ్,కాటపల్లి విజయ్ కుమార్, బొడిగె మల్లేష్,నాగు నాయక్,ఉపేందర్, కావాలి రాము,ప్రశాంత్ రెడ్డి,శానిటైజర్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.